


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం | బాపట్ల

ఆదివారం 11 మే 2025 పేజీలు 16







దర్శి నియోజకవర్గ ప్రజల అభిమాన నేత,
పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి,
నిత్యశ్రామికులు, మా డైనమిక్ లీడర్
డాక్టర్ **గొట్టిపాటి లక్ష్మి** గారికి
హృదయపూర్వక
**జన్మదిన శుభాకాంక్షలు**




**గొట్టిపాటి వెంకటేశ్వర్లు**
మాజీ జిల్లా గ్రంధాలయం డైరెక్టర్, ఆవులమంద గ్రామం




**లక్ష్మీ మేడమ్ గారికి**
**జన్మదిన శుభాకాంక్షలు**
దర్శి నియోజకవర్గ ప్రజల అభిమాన నేత,
పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి,
దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి
డాక్టర్ **గొట్టిపాటి లక్ష్మీ** గారికి
హృదయపూర్వక
**జన్మదిన శుభాకాంక్షలు**
మీరు నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో
వర్థిల్లాలని ఆ భగవంతుని కోరుకుంటూ...



**పుల్లలచెరువు సత్యనారాయణ(చిన్న)**
నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు

**మారెళ్ళ వెంకటేశ్వర్లు**
ఒంగోలు పార్లమెంట్ టి.డి.పి. ఉపాధ్యక్షులు, రామచంద్రాపురం

**గుర్రం బాలకృష్ణ**
నియోజకవర్గ తెలుగుయువత కార్యదర్శి, త్రిపురసుందరిపురం

**సాని సుబ్బు**
మండల తెలుగుయువత నాయకులు, శేషంవారిపాలెం




**లక్ష్మీ మేడమ్ గారికి**
**జన్మదిన శుభాకాంక్షలు**
దర్శి నియోజకవర్గ ప్రజల అభిమాన నేత,
పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి,
దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి
డాక్టర్ **గొట్టిపాటి లక్ష్మీ** గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
మీరు నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో
వర్థిల్లాలని ఆ భగవంతుని కోరుకుంటూ...



**మేదరమెట్ల వీరనారాయణ**
తెలుగుదేశం పార్టీ నాయకులు
మరియు **ముండ్లమూరు గ్రామ తెలుగుదేశం పార్టీ**

# ప్రజాసేవకు ప్రతిరూపం

# డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

కడియాల వారి కోడలిగా.. గొట్టిపాటి వారి ఆడపడచుగా మన్ననలు

దర్శి అభివృద్ధిలో గొట్టిపాటి లక్ష్మి మార్క్ రాజకీయం

నారా చంద్రబాబు ఆశయ సాధన దిశగా ప్రయాణం

సమస్యలను పరిష్కరించడంలో రాజకీయ చాతుర్యం

ప్రజా సేవకు మన్ననలు తెలుపుతున్న దర్శి ప్రజానీకం

గొట్టిపాటి లక్ష్మి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక కథనం



ఆప్తులకు ఆమె అమ్మ.. నమ్మిన వారికి వెన్నంటి ఉండి నడిచే విజ్ఞురాలు.. పరిస్థితులు ఎలా ఉన్నా సహనం, చురుకుదనంతో సమస్యను పరిష్కరించే వ్యక్తిత్వం.. ప్రజలకు ఇచ్చిన మాట కోసం ఎన్ని కష్టాలు ఎదురైనా, అవాంతరాలు ఉత్పన్నమైన అధిగమించే మనత్తత్వం.. రాజకీయంగా ఉద్దండులు ఏలినకోటలో తన రాజకీయ చాతుర్యాన్ని ప్రదర్శిస్తూ అన్ని వర్గాల ప్రజలకు నేనున్నానే భరోసా ఇస్తున్న మహిళామూర్తి. ఉన్నత చదువులు.. ఉన్నత వైద్య వృతితో ప్రజలకు అండగా ఉండటమే కాక వారి ప్రతి సమస్య తమ సమస్యగా భావించి ప్రజలకు అండగా కడియాల వారి కోడలిగా.. గొట్టిపాటి వారి ఆడపడుచుగా ఆ ప్రాంత ప్రజలకు ఆమె అందిస్తున్న సేవలు రాబోయే తరాలకు ఆదర్శనీయం. దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి జన్మదినం సందర్భంగా 'సూర్య' ప్రత్యేక కథనం...







**సూర్యప్రతినిధి, ఒంగోలు**

ప్రజలను ఆదరించడం కుటుంబ వారసత్వంగా అలవర్చుకున్న దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మీ ఆ ప్రాంత ప్రజలకు తమ సొంత బిడ్డగా మారి సమస్యలు తెలుసుకుంటూ వారిలో ఒకరిగా మారిపోయారు. దర్శి తన రాజకీయాలకు పునాదిగా మార్చుకొని ఆ ప్రాంత ప్రజలకు ఆమె అండగా నిలుస్తున్నారు. విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు ప్రోత్సహంతో దర్శి అభివృద్ధిలో తన మార్కు పాలనతో ముందుకు వెళుతున్నారు. విద్యా వంతురాలు, వైద్యవృత్తితో ప్రజలకు ఆమె చేసిన సేవలే కొలమానికంగా అదేస్థాయిలో దర్శి నియోజకర్గంలోని ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ నేనున్నా అంటూ ధైర్యాన్ని కల్పించి వారి సమస్యలు పరిష్కరిండంలో చూపిస్తున్న చొరవ ఆ ప్రాంత ప్రజల నుంచి మన్ననలు అందేలా చేస్తుంది.

ఎన్నికల సమయంలో పార్టీ అధిష్టానం ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. సమస్యలను పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకొని వెళ్లి వాటిని పరిష్కరించడంలో గొట్టిపాటి లక్ష్మీ చూపిస్తున్న చొరవతో దర్శి నియోజకవర్గం అభివృద్ధిపథంలో ముందుకు వెళుతుంది. దర్శి అభివృద్ధి ప్రణాళికపై ఒక అంచనా నివేదికను గతంలోనే తయారు చేసి దానిని పక్కాగా అమలు చేస్తున్నారు. ఆమెతోపాటు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావులు దర్శి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడం, కుటుంబ సహకారంతో దర్శిని తన కంచుకోటగా మార్చుకొని రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి దిశగా నడిపించాలని ఆమె కృషి దర్శి ప్రజలను ఆకట్టుకుంటోంది. దర్శి ప్రాంతంలో తాగునీటి సమస్య పరిష్కారం, గ్రామీణ ప్రాంతాల్లో వలసల నివారణ, దొనకొండ ప్రాంతంలో పారిశ్రామిక కారిడార్ వంటి జోన్, దర్శి పట్టణంలో అభివృద్ధి మౌలిక సదుపాయాలు కల్పన, రోడ్లు, డ్రెయినేజీ విస్తరణ, ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి, డిగ్రీ కాలేజీ శాశ్వత భవనాలు, సాగర్ కాలువల మరమ్మతులు, అభివృద్ధిపై డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ దృష్టి సారించి సాకారం చేస్తున్నారు. ఒక డాక్టర్‌గా, మహిళా నాయకురాలిగా దర్శి నియోజకవర్గంలో చురుగ్గా పనిచేస్తూ అతి తక్కువ కాలంలో ప్రజల అభిమానాన్ని చూరగొంటున్నారు.







## డాక్టర్ లక్ష్మి జన్మదిన సందర్భంగా భారీ ఏర్పాట్లు



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి జన్మదిన వేడుకలు ఆదివారం జరగనున్నాయి. అందులో భాగంగా తెలుగు తమ్ముళ్లు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. దర్శి లోనిడాక్టర్ లక్ష్మి నివాసం వద్ద గత మూడు రోజులు నుంచి భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. దర్శి టౌన్‌తో పాటు, లంకోజనపల్లిరోడ్డు ఆమె ఇంటికి వద్ద ఫ్లెక్సీలో తోరణాలతో నిండిపోయింది. డాక్టర్ లక్ష్మిని కలిసేందుకు వచ్చే కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తెలుగు తమ్ముళ్లు ఏర్పాట్లు చేశారు. స్టేజి వద్ద భోజన ఏర్పాట్లు వద్ద భారీగా ఏర్పాట్లు చేశారు. డాక్టర్ లక్ష్మికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే కార్యకర్తలు ప్రజలు అధికారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. డాక్టర్ లక్ష్మీ జన్మదిన సందర్భంగా దర్శి పట్టణమంతా పసుపుమయం అయింది. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమాలు, దేవాలయాల్లో టిడిపి కార్యకర్తలు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ చేయనున్నారు. డాక్టర్ లక్ష్మీ జన్మదిన సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోటా హనుమంతరావు విద్యార్థులకు ఉచితంగా 45 రోజులపాటు కంప్యూటర్ శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం
BAPATLA బాపట్ల







జన్మదిన శుభాకాంక్షలు
దర్శి నియోజకవర్గ ప్రజల అభిమాన నేత,
పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి,
నిత్యశ్రామికులు, మా డైనమిక్ లీడర్
డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గారికి
హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
కామేపల్లి చెంచయ్య
టిడిపి నాయకులు, దొనకొండ (మం)
దుగ్గింపూడి కోటేశ్వరరావు
టిడిపి నాయకులు, దొనకొండ (మం)
శింగమనేని హనుమంతు
టిడిపి నాయకులు, దొనకొండ (మం)
విప్పర్ల శేషు
టిడిపి నాయకులు, దొనకొండ (మం)
వల్లపునేని ఆదినారాయణ
సర్పంచ్, లక్ష్మీపురం, దొనకొండ (మం)
వీరపునేని వెంకన్న చౌదరి
దొనకొండ మండల టి.డి.పి. నాయకులు, అరవల్లిపాడు గ్రామం
శివశక్తి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ - వైజాగ్


జన్మదిన శుభాకాంక్షలు
దర్శి నియోజకవర్గ ప్రజల అభిమాన నేత,
పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి,
నిత్యశ్రామికులు, మా డైనమిక్ లీడర్
డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గారికి
హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
HAPPY Birthday
Gottipati Lakshmi Garu
దేవినేని కోటేశ్వరరావు
మండల తెలుగుదేశంపార్టీ నాయకులు, ఉమామహేశ్వరపురం

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## నూతన కమిటీల ఏర్పాటు: ఎమ్మెల్యే





అమృతలూరు (భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: అమృతలూరు గ్రామంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో అమృతలూరు మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం శనివారం వేమూరు శాసనసభ్యులు నక్కాఆనంద బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆనంద బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి చేసుకోవాల్సిన అవసరం మన మీద ఎంతైనా ఉంది. కుటుంబ సాధికారసారదలను మనం నియమించుకున్నాము. ఇప్పుడు బూత్ లు మరియు గ్రామ కమిటీలను పూర్తి చేసుకోవాలన్నారు. మనం పాత స్ట్రక్చర్ని వాడుతున్నాము, కాకపోతే కొత్తగా బూత్ కన్వీనర్ లకు తోడుగా కో-కన్వీనర్ లను నియమించుకోవాల్సి ఉంటుందన్నారు. అలాగే యూనిట్ మరియు క్లస్టర్ కూడా కో-కన్వీనర్ల ను నియమించుకోవాలని తెలిపారు. అమృతలూరు మండల పరిధిలోని అన్ని గ్రామాల నాయకులు మరియు కార్యకర్తలతో మాట్లాడి బూత్,యూనిట్,క్లస్టర్, మరియు గ్రామ కమిటీలను నియమించడం జరిగిందని ఆనందబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమృతలూరు మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## నేడు చుండూరు,కొల్లూరు మండలాల తెలుగుదేశం పార్టీ సమావేశాలు



చుండూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్:వేమూరు నియోజకవర్గ పరిధి లోని చుండూరు,కొల్లూరు మండలాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్త్రుత స్థాయి సమావేశం ఈ నెల 11న జరుగనున్నదని తి డి పి కార్యాలయ సిబ్బంది శనివారం తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారంఆదివారం ఉదయం గం 10.00 లకు చుండూరు గ్రామము లో బాబు కళ్యాణమండపం నందు తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరుగనున్నదన్నారు.ఆదివారం మధ్యాహ్నం గం 3.00 ల కు కొల్లూరు లోని ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్ నందు కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరుగనున్నదన్నారు.ఈ సమావేశ ముఖ్య ఉద్దేశ్యము గ్రామ కమిటీలు, బూత్,యూనిట్, క్లస్టర్ ఇంచార్జ్ ల నియామకం గురించి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మన ప్రియతమ నేత నక్కా ఆనంద బాబు పాల్గొంటారని తెలిపారు. కావున చుండూరు,కొల్లూరు మండల పరిధిలోని అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో ఈ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టిడిపి కార్యకర్త



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఓమ్మేవరం గ్రామంలో ఇటీవల రోడ్డు యాక్సిడెంట్‌లో మరణించిన నార్నె సురేష్‌కి టీడీపీ సభ్యత్వం కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి 5 లక్షల రూపాయలను అందించి వారి కుటుంబ సభ్యులను సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో మండల పార్టీ అధ్యక్షులు తేళ్ళ మనోజ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జిలు కాకర్ల లక్ష్మి వరప్రసాద్, గుమ్మడి సాయిబాబా, గ్రామ పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి సురేష్, గ్రామ సర్పంచ్ పాలపర్తి బాలకోట య్య, ఈదర రాజా, కనగాల శ్రీనివాసరావు, కొమ్మినేని రమేష్, నందిగం కోటయ్య, సెల్వం, పార్వతి, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం బోల్తా.. యువకునికి గాయాలు

అద్దంకి, మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనం బోల్తా పడి యువకునికి గాయాలైన సంఘటన కలవకూరు రోడ్డులోని అపార్ట్మెంట్ వద్ద శనివారం సాయంత్రం జరిగింది. 108 సిబ్బంది అందించిన సమాచారం మేరకు మండలంలోని గోవాడ గ్రామానికి చెందిన తారక్ చంద్ ద్విచక్ర వాహనంపై అద్దంకి వస్తున్నాడు. అపార్ట్మెంట్ సమీపంలోకి రాగానే ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం బోల్తా పడి తారక్ చెందుకు గాయాలయ్యాయి. స్థానికులు 108 కి సమాచారం అందించడంతో వారు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది: మంత్రి అనగాని



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్రానికి వెన్నుముక రైతు, రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్ అన్నారు. శనివారం మండల వ్యవసాయ కార్యాలయం వద్ద నియోజకవర్గంలోని నాలుగు మండలాల లకు సంబంధించి వ్యవసాయ యాంత్రీకరణ పథకం ఎస్ ఎం ఎ ఎం 2024- 25 సంవత్సరంకు సంబంధించి వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లును, కవులు రైతు కార్డులను మంత్రి అనగాని చేతులు మీదగా రైతులకు అందించారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరిచి, రైతులకు అండగా ఉండాలనేది కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యం అని ఆయన అన్నారు. సుమారు 45 లక్షల విలువ గలిగిన వ్యవసాయ పనిముట్లను 18,43,580 లక్షల రూపాయల రాయితీతో రైతులకు పనిముట్లు అందిస్తున్నాం. ఇవే కాదు రాబోయే రోజుల్లో వ్యవసాయానికి కావలసిన ఆధునిక పరికరాలు రైతులకు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామలక్ష్మి, ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని, డి ఎల్ పి ఓ శ్రీనివాసన్, తహసీల్దార్ సిహెచ్ పద్మావతి, రేపల్లె మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్ విజయబాబు, చెరుకుపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి టి బాలాజీ గంగాధర్, మిగిలిన మండల వ్యవసాయ శాఖ అధికారులు, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## డాక్టర్ కొర్రపాటి గంగాధరరావు జయంతి సభ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: శతాధిక నాటక రచయిత నవ యువ నటుల స్ఫూర్తి ప్రదాత డాక్టర్ కొర్రపాటి గంగాధర రావు బాపట్ల వాస్తవ్యులగుట బాపట్లకు ఎంతో గర్వకారణమని రావూరి నరసింహ వర్మ పేర్కొన్నారు. బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన కొర్రపాటి గంగాధర్ రావు 103 వ జయంతి సభకు సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు .1950-60 దశాబ్ది కాలంలో తెలుగు రాష్ట్రాలలో ప్రతినిత్యం ఏదో ఒక వేదికపై కొర్రపాటి వారి నాటక ప్రదర్శన జరుగుతూనే ఉండేదని రావూరి నరసింహ వర్మ వివరించారు. వారు నాటికలే కాక దాదాపు 20 నవలలు కూడా రచించారన్నారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ సాహితీవేత్త అబ్దుల్ ఖాదర్ జీలాని మాట్లాడుతూ గంగాధరరావు దాదాపు 130 నాటక నాటికలు రచించారన్నారు .12 రేడియో నాటికలు కూడా రచించారన్నారు. నాటక రంగంపై 65 వ్యాసాలు కూడా రచించారని తెలియజేశారు. బోధి శ్రీ, లంబోడోళ్ళ రాందాసు, స్వర్గసీమ, వంటి నవలలు కూడా రచించారన్నారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ నవ యువ కళాకారులు ప్రదర్శించటానికి అనువుగా ఉండే స్త్రీ పాత్రలేని నాటికలు రచించి ఎందరో నటులకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచారన్నారు. సాహితీ భారతి సభ్యులు దగ్గుమల్లి శామ్యూల్ మాట్లాడుతూ ఇద్దరు మిత్రులు, మాయని మమత వంటి సినిమాలకు గంగాధర్ రావు సంభాషణలు కూడా రచించారని తెలియచేశారు .ఈ సభలో ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, కాళిదాసు, తదితరులు ప్రసంగించారు.

## మద్యపాన వ్యసనంపై అవగాహన కార్యక్రమం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా శనివారం బాపట్ల పట్టణం 3వ వార్డు, రాజీవ్ గాంధీ కాలనీలో సి ఏ ఆర్ఈ (కేర్ కమిటీ ఫర్ ఆల్కహాల్ అవేర్నెస్, రెస్పాన్సివ్ ఎడ్యుకేషన్) అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఆఫీసర్ బి. వెంకటేశ్వర్లు వారి ఆధ్వర్యంలో మద్యపాన వ్యసనం వల్ల దుష్ఫలితాలు దాని వలన సమాజంలో ఎదురయ్యే సమస్యలు వ్యస న విముక్తికి గల అవకాశాలను గురించి వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని. విజయమ్మ మాట్లాడుతూ వ్యసనం నుండి విముక్తి పొందాలనీ డిఅడిక్షన్ సెంటర్లలో చేర్పించినచో వారు వ్యసన విముక్తికై అన్ని విధాల తోడ్పాటు అందిస్తారని తెలియజేశారు. డిస్ట్రిక్ట్ సోషల్ వెల్ఫేర్ అధికారి రాజా దెబోరా మాట్లాడుతూ మద్యపాన వ్యస నం వల్ల వ్యక్తులు కుటుంబం ఎదుర్కొనే ఆర్థిక, సామాజిక ఇబ్బందులను గురించి కూలం కషం గా ప్రసం గించారు. అదేవిధంగా నరాలు, మానసిక వైద్య నిపుణులు డాక్టర్ సందీప్, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ , బాపట్ల ఏరియా కోఆర్డినేటర్ ఎన్.శ్రీలత, అబ్జర్వేషన్ సైకాలజిస్ట్ పిన్ని బోయి న శ్రీమన్నారాయణ వ్యసనం నుండి విముక్తి పొందే వారికి అందించే మద్దతు, అవకాశాల ను గురించి విపులంగా ప్రసంగిం చారు. ప్రొహి బిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పాలపర్తి. గీతిక, ఎస్సై లు దేవర.ప్రభుదాస్, ఎస్. మౌనిక, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తాటిపర్తిని సన్మానించిన మండల వైసిపిలు నేతలు



త్రిపురాంతకం, మేజర్ న్యూస్: యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌ను త్రిపురాంతకం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ బీసీ నాయ కులు మురారి గాలయ్య యాదవ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్గనైజేషన్ సభ్యులు గొలమారి బాల్ కోటిరెడ్డి గణపవరం చెరువు నీటి సంఘం మాజీ అధ్యక్షులు మునుకూరి వెంకటేశ్వర్ రెడ్డి, నడిగడ్డ మాజీ గ్రామ సర్పంచ్ రమణారెడ్డిలు ఎమ్మెల్యే చంద్రశేఖర్‌ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే చంద్రశేఖర్ సేవాభావాన్ని నియోజకవర్గ ప్రజలు ఎప్పటికీ మరువలేరని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## గ్రామ పార్టీ కార్యవర్గ కమిటీలు ఏర్పాటు చేయాలి:ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా గ్రామ పార్టీ కార్యవర్గాలను త్వరితగతి న పూర్తిచేసి అందజేయాలని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలియజేశారు. శనివారం స్థానిక లక్ష్మీ గణపతి కళ్యాణ మండపంలో మం డల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు పార్టీ సంస్థాగత నిర్మాణం చేసుకోవాల న్నారు గ్రామ కమిటీల ఏర్పాటు అదేవిధంగా క్లస్టర్ కన్వీనర్,కో-కన్వీనర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. బూత్ స్థాయి నుంచి కన్వీనర్ ఇద్దరు పేర్లు సూచించి నియామకం చేసుకోవాల్సి ఉంటుందని పార్టీ నాయకులకు తెలియజే శారు. ఆవిధంగా పార్టీ నాయకులు చర్చించుకుని అందరికీ ఆమోదయోగమైన నాయకులను సూచించి కార్యవర్గాలను త్వరగా తిన పూర్తి చేయాలని కోరారు, కార్యక్రమంలో ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షులు దండే సుబ్బా రావు,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయ బాబు,క్లస్టర్ ఇన్‌చార్జిలు షేక్ అనీఫ్,దాది లక్ష్మణరావు, అమ్మిశెట్టి కిషోర్, ఉక్కుర్తి నాగయ్య,మన్నె పసి, దొప్పల పూడి సుధాకర్, వట్టిప్రోలు యోబు,రవిప్రసాద్, లంకోజి నాగమల్లేశ్వరరావు, పి దాశరధి,వేల్పుల జయప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## 25న ఎంపీజే ప్రాంతీయ మహాసభ



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ప్రకాశం, పల్నాడు, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల ప్రాంతీయ మహాసభ ఈనెల నెల 25వ తేదిన గుంటూరు జరుగుతున్నందున దానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణం లోని స్థానిక యంపీజే ఆఫీసులో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యంపీజే రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రోజురోజుకీ పెరుగుతున్న మతోన్మాదం, అన్యాయం, లంచగొండితనం, అంటరానితనాన్ని నిర్మూలించినప్పుడే దేశం పురోభివృద్ధి వైపుకు వెళ్తుందని, అలాగే భారత్‌లో పాకిస్థాన్ పాల్పడుతున్న తీవ్రవాదానికి వ్యతిరేకంగా కుల, మతాలకు అతీతంగా ఒక్కటై ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యంపీజే మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ అబ్దుల్ రసూల్, ప్రకాశం జిల్లా అద్యక్షులు షేక్ ఖాసిం, పట్టణ అధ్యక్షుడు షేక్ నాగూర్ మీరావలి, ఉపాధ్యక్షులు సయ్యద్ మస్తాన్ వలి, షేక్ అబ్బాస్, నాయకులు షేక్ అమీర్, రహ్మతీయ మస్జిద్ కార్యదర్శి షేక్ బాషా, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# మహిమాన్విత క్షేత్రం 'శింగరకొండ'

## కుంభాబిషేక మహోత్సవానికి తరలి రండి: సహాయ కమిషనర్





అద్దంకి, మేజర్‌న్యూస్: మహిమాన్విత క్షేత్రం శింగరకొండ ప్రసన్నాంజనే యస్వా మి ఆలయం వద్ద 14 నుండి 19 వరకు జరగనున్న మహాదివ్య కుంభాబిషేకానికి భక్తులు భారీగా తరలి రావాలని సహాయ కమిషర్ ఎం. తిమ్మానాయుడు అన్నారు. కార్యాలయం వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.6.83 కోట్ల అంచనాతో చేపట్టిన రాతి ముఖమండపం నిర్మాణ పనులు పూర్తి అయ్యాయన్నారు. ఈనెల 14 నుంచి 19 వరకు వివిధ రకాల పూజలు నిర్వహించనున్నారు.

**13న జీవధ్వజము ఊరేగింపు...**

సన్నాంజనేయస్వామి ఆలయ ఎదుట ప్రతిష్టించనున్న జీవధ్వజము ఊరేగింపు 13వ తేదీ సాయంత్రం 4:30 నుండి అద్దంకి పట్టణంలో జరగనుంది. దాత మేదరమెట్ల శంకరారెడ్డి కుటుంబీకుల ఆధ్వర్యంలో రూపొందించిన జీవధ్వజమును ఊరేగింపుగా పట్టణ పురవధుల్లో ఊరేగింపు నిర్వహించి అక్కడ నుంచి శింగరకొండకు చేరుతుందని సహాయ కమిషనర్ వివరించారు.

**19 న మహా కుంభాబిషేకం...**

19వ తేదీ జరిగే ధ్వజ యంత్రస్థాపన, జీవి ద్వజస్థంభ ప్రతిష్ట, విమానశిఖర కుంభాభిషేకం కార్యక్రమాలు శృంగేరిపీఠ ఉత్తరాధికారి విధుశేఖర భారతీస్వామి వారిచే నిర్వహించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర విద్యుత్తు శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ చే స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. దీనికి గాను, బాపట్ల, నరసరావుపేట ఎంపీలు తెన్నేటి కృష్ణప్రసాద్, లావు శ్రీకృష్ణదేవరాయలు తోపాటు మంత్రులు, అనం రామనారాయణరెడ్డి, కొలుసు పార్థసారథి, డిబీవీ స్వామి, సహచర ఎమ్మెల్యేలు, ప్రముఖులు, దాతలు పాల్గొననున్నట్లు చెప్పారు.

**సముద్ర, నది జలాలతో స్వామివారికి అభిషేకం...**

కుంభాభిషేకం జరిగే 19వ తేదీ ఉదయం 5 గంటలకు గుండ్లకమ్మ నది నుంచి 1008 మంది ముత్తయిదువులతో గజసహిత, మంగళ వాయిద్యాల నడుమ జరిగే ఊరేగింపు ఆలయం వరకు జరుగుతుందన్నారు. సముద్ర, నదీజలాల(కావేరి గంగా, గోదావరి, కృష్ణ, యమున, నర్మద, తుంగభద్ర, హిందూ, అరేబియా సముద్రాలు, బంగాళాఖాతం) తో అభిషేకం జరుగుతుందన్నారు. ఐదు రోజుల పాటు జరగనున్న మహాకుంభాబిషేక కార్యక్రమానికి హాజరయ్యే భక్తులకు అండగా సామాజిక సత్రాల నిర్వాహకులు అన్నదానం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## అమరవీరుడు మురళి నాయక్ నివాళులు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: దేశం కోసం తన ప్రాణాన్ని విడిచిన అమరవీరుడు మురళీ నాయక్‌కు పుల్లలచెరువు గ్రామస్తులు ఆర్మీ జవాన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పుల్లలచెరువు మండల కేంద్రంలో మాజీ ఆర్మీ సైనికుడు పసుపులేటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితాండ పంచాయతీకి చెందిన వీర జవాన్ మురళీ నాయక్ కు పుల్లలచెరువు గ్రామస్తులు అందరు కలిసి ఒక నిమిషం మౌనం పాటించి అనంతరం నివాళులు అర్పించారు.పలువురు మాట్లాడుతూ భారత వీర జవాన్ మురళి నాయక్ దేశానికి చేసిన సేవలు మరువలేని వని పలువురు కొనియాడారు.దేశం కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల ను స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు.భారత దేశం జిందాబాద్,జోహార్ అమరవీరులకు అను నినాదాలు మిన్నంటాయి. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రాములు,కొర్లకుంట జానకి రఘు,పయ్యావుల ప్రసాద్, ఉప్పల హనుమంతరావు,ఇదమ్మ,చిర్లంచర్ల సుబ్బారావు,గోపవరపు బాల రామాంజనేయులు ,లింగంగుంట్ల ప్రసాద్, కాయకోకుల ఎల్లయ్య, కొత్త వెంకటేశ్వర్లు, బలిగొడుగు కృష్ణమూర్తి, మేడికొండ లక్ష్మణ, గ్రామస్థులు జై జవాన్ అంటూ నివాళులర్పించారు.

## ఘనంగా పోలేరమ్మకు పొంగళ్లు

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని దేవాంగపురిలోని విద్యానగర్, అయోధ్య నగర్ వాసులు శనివారం పోలేరమ్మ పొంగళ్ళు సమర్పణ వేడుక ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యానగర్లోని నాగరాజు, విజయలక్ష్మి దంపతుల ఇంటి వద్ద నుండి సద్ది, నైవేద్య కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం వడపప్పు, పానక కార్యక్రమాలతో పాటు, ప్రభ ఊరేగింపు కార్యక్రమాలు సందడిగా కొనసాగాయి. తప్పెట్లతో, బాణసంచా కాలుస్తూ పోలేరమ్మ గుడి వద్దకు వేలాది మంది భక్తులు చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. ఇటు పక్కగ్రామాలను కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, నిర్వహణ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పీఎం సూర్య ఘర్ - ముఫ్త్ బిజిలీ యోజనతో ప్రతి ఇంటికి వెలుగులు



కనిగిరి, మేజర్‌న్యూస్: పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంలో సోలార్ ద్వారా వెలుగులు అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్గానారు.స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో శ్రీరామ ఎంటర్ ప్రైజస్ సంస్థ సోలార్ రూఫ్ టాప్ ప్రచార వాల్ పోస్టర్‌ను నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రేరణతో కేంద్ర ప్రభుత్వ సబ్సిడీతో పాటు తన వ్యక్తిగత నిధుల నుండి రూ.20 వేలు అదనంగా రాయితీగా అందించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్‌లను ఏర్పాటు చేసుకొని విద్యుత్ బిల్లులు ఆదా చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ ఎంటర్ ప్రైజస్ సంస్థ యజమాని పాపిరెడ్డి రామాంజనేయ రెడ్డి, పట్టణ టీడిపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, పిచ్చాల శ్రీనివాసులు రెడ్డి, దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, సానికొమ్ము విజయభాస్కర్ రెడ్డి, గుడిపాటి ఖాదర్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## మురళి నాయక్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది

బాపట్ల మేజర్ న్యూస్: ఆపరేషన్ సిందూర్ లో భాగంగా జమ్మూ కశ్మీర్ యుద్ధభూమిలో పోరాడుతూ మన రాష్ట్రానికి చెందిన మురళి నాయక్ వీరమరణం పొందడం నన్ను తీవ్ర ఆవేదనకు గురిచేసింది అని తెలియజేశారు బాపట్ల నియోజకవర్గ శాసనసభ సభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ రాజు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం గడ్డంతాండ పంచాయతీ కళ్లి తాండా గ్రామానికి చెందిన మురళి నాయక్ చూపిన ధైర్య,సాహసాలు రాష్ట్రానికే గర్వకారణం అని అన్నారు. ఆయన కుటుంబానికి అన్నివిధాలా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు.

SRUTHI COLLEGE OF NURSING
GULLAPALLI– 522 309.
Cherukupalli (M), Bapatla (Dist),
Contact : 7032668855, 8897150503
Invite applications for admission in to M.Sc.
Nursing Courses for the academic year
2024 –2025
Both Females & Males.
(Under Management Quota)
Eligibility for M.Sc.: B.Sc,(N), P.B.Sc. (N), Pass




దర్శి నియోజకవర్గ ప్రజల అభిమాన నేత,
పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి,
నిత్యశ్రామికులు, మా డైనమిక్ లీడర్
డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ గారికి
హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
తాటికొండ శ్రీనివాసరావు
ఎం.పి.పి., తాళ్ళూరు మండలం
ఇడమకంటి శ్రీనివాస్‌రెడ్డి
యువనాయకులు, తాళ్ళూరు
పిన్నిక రమేష్‌బాబు
బి.సి.సెల్ నాయకులు, నాగంబొట్లపాలెం
రాచకొండ వెంకట్రావు
క్లస్టర్ ఇన్‌ఛార్జి, బెల్లంకొండవారిపాలెం


దర్శి నియోజకవర్గ ప్రజల అభిమాన నేత,
పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి,
దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి
డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
మీరు నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో
వర్ధిల్లాలని ఆ భగవంతుని కోరుకుంటూ...
పిన్నింటి గోపీకృష్ణ
టిడిపి నాయకులు
అద్దంకి
నర్రా శివకృష్ణ
తెలుగుయువత నాయకులు
అద్దంకి
రావూరి దుర్గాప్రసాద్
తెలుగుయువత నాయకులు
అద్దంకి
గొట్టిపాటి వెంకటేశ్వరరావు
తెలుగుయువత నాయకులు
శామంతపూడి


జనహృదయనేతకు
జన్మదిన శుభాకాంక్షలు
దర్శి నియోజకవర్గ ప్రజల అభిమాన నేత,
పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి,
దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి
డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ గారికి
హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
మీరు నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో
వర్ధిల్లాలని ఆ భగవంతుని కోరుకుంటూ...
కిలారి రామమోహనరావు
తెలుగుదేశం పార్టీ నాయకులు
బయ్యవరం


HAPPY Birthday
Gottipati Lakshmi Garu
అభివృద్ధి ప్రధాత,నిత్యశ్రామికులు,
దర్శి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జి
డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
నారపుశెట్టి పిచ్చయ్య
చైర్మన్, దర్శి నగరపంచాయితీ
గర్నెపూడి స్టీఫెన్
వైస్ చైర్మన్, 4వ వార్డు కౌన్సిలర్
తలారికోటయ్య
వైస్ చైర్మన్,16వ వార్డు కౌన్సిలర్
వి.సి.రెడ్డి
2వ వార్డు కౌన్సిలర్
పసుపులేటి శేషమ్మ
10వ వార్డు కౌన్సిలర్
నక్క చంద్ర
12వ వార్డు కౌన్సిలర్
ఇత్తడి సునీత
3వ వార్డు కౌన్సిలర్
HAPPY BIRTHDAY
బత్తుల తిరుపతయ్య
13వ వార్డు కౌన్సిలర్
బత్తుల పద్మ
14వ వార్డు కౌన్సిలర్
కల్లూరి మహేశ్వరి
15వ వార్డు కౌన్సిలర్
పాణెం వలిబాబు
17వ వార్డు కౌన్సిలర్
నారపుశెట్టి ధనలక్ష్మి
18వ వార్డు కౌన్సిలర్
దారం నాగవేణి
19వ వార్డు కౌన్సిలర్
కనకం మల్లేశ్వరి
20వ వార్డు కౌన్సిలర్
ఎనుముల సరస్వతి
9వ వార్డు కౌన్సిలర్
ఒగ్గు పవన్ కుమార్
కౌ-ఆప్షన్ సభ్యులు
షేక్ నూర్‌జహాన్
కౌ-ఆప్షన్ సభ్యులు
MADAM GARU

సూర్య www.suryaa.com



## అంగరంగ వైభవంగా శ్రీ రామస్వామి తిరునాళ్లు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన టంగుటూరులోని ముదిరాజు కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ రామస్వామి తిరునాళ్లు శనివారం రాత్రి అంగరంగ వైభవంగా ఘనంగా జరిగింది. ముదిరాజుల కులదైవమైన శ్రీ రామస్వామికి ప్రతి ఏటా శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని ముదిరాజుల సంఘం ఆధ్వర్యంలో శ్రీ రామస్వామికి తిరునాళ్లు ఘనంగా నిర్వహిస్తారు. ముదిరాజులు తమ కులవృత్తి అయినచేపలు వేటకు వెళ్లి సమయంలో తమకుల దైవమైన రామస్వామిని ప్రార్థించుకొని వేటకు వెళ్లి తిరిగి క్షేమంగా తమ గృహాలు చేరుకుని కుటుంబాలు ఆనందంగా ఉన్నందువలన ముదిరాజులు శ్రీరామ స్వామికి



తిరునాళ్లు ప్రతియేటా జరపటం ఆనవాయితీ. శనివారం ఉదయం గ్రామ ప్రజలు శ్రీరామ స్వామికి అఖండ జ్యోతి సందర్భంగా హారతులు అందుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదములు స్వీకరించారు. రాత్రికి శ్రీరామ స్వామిని విద్యుద్దీ కరణతో అలంకరించిన గుమ్మటంపై ఉంచి గ్రామో త్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా నెమలి ఆట, కోలాటం ఏర్పాటు చేయగా భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. రాత్రికి ఏర్పాటుచేసిన సినీ పాటకచేరి ప్రజలను మైమరిపి ంచింది. శ్రీ రామ స్వామి తిరుణాల సందర్భంగా పలు దుకాణాలు పురం సెంటర్లో వెలిశాయి. ఈ తిరుణాల్లో మండలం నుండి పలు గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని శ్రీరామ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘనంగా పివి రావు జయంతి



కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక కనిగిరిలోని అఖిలభారత మాల సంఘాల జేఏసీ ఆఫీసు నందు స్వర్గీయ పివి రావు 76వ జయంతి వేడుకలు (పోతుల విగ్నేశ్వర రావు) జయంతి కార్యక్రమం మాల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పివి రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదలవాడ బాల గురవయ్య, అఖిలభారత మాల సంఘాల జేఏసీ కన్వీనర్ యరజాల బాల నారాయణ మాట్లాడుతూ మాల మహానాడు వ్యవస్థా పకుడు మహనీయుడు ఆంధ్రప్రదేశ్‌లో దళిత మాల సమాజం కోసం అవిశ్రా ంతంగా పోరాడిన సామాజిక సంస్కర్త నాయకుడు అన్నారు. ఈ కార్యక్రమ ంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా మాల జేఏసీ ఉపాధ్యక్షులు కలవకూరి శాంత రాజు, ఉమ్మడి ప్రకాశం జిల్లా ఉద్యోగ సంఘాల నాయకులు స్వర్ణ యానాది, ప్రకాశం జిల్లా దళిత హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, బిటిఏ నాయకులు ఉపాధ్యాయులు పాపాపత్తిని నాగేశ్వరరావు, రిటైర్ లైన్ ఇన్స్పెక్టర్ మురహరి వెంకటేశ్వర్లు, ఉమ్మడిప్రకాశం జిల్లా మాల జేఏసీ ప్రధాన కార్యదర్శి కొటికల బాలబాదుర్ల, కనిగిరి నియోజకవర్గం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కార్యదర్శి కోటపాటి రమణ, పీసీ పల్లి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షులు నోసిన రోశయ్య, సహాయ కార్యదర్శి దమ్ము శ్రీనివాసులు, రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ కుదారి కొండయ్య, క ళ్ళు వెంకటనారాయణ, జొన్నలగడ్డ ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మీ కోసం గ్రీవెన్స్ మంగళవారానికి మార్పు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో ని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరగా ల్సిన మీ కోసం గ్రీవెన్స్ కార్యక్రమం జిల్లా కేంద్రమైన ఒంగోలులో జిల్లా స్థాయి రివ్యూ సమావేశం జరుగుచున్న కారణంగా ఈ నెల 12వ తేది సోమవారం జరపవలసిన మీకోసం గ్రీవెన్స్ ఈ నెల 13వ తేది మంగళవారం నకు మార్చబడినదని తహశీల్దార్ కె.వెంకటే శ్వరరావు తెలిపారు. మండల ప్రజలు, రైతులు మీ కోసం గ్రీవెన్స్ కార్యక్రమా న్ని మంగళవారం వచ్చి సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ తెలిపారు.

## యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద



కర్లపాలెం, మేజర్ న్యూస్.యువతకు స్ఫూర్తి, మార్గదర్శిగా నిలిచిన వ్యక్తి స్వామి వివేకానంద అని శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు అన్నారు.కర్లపాలెం రామకృష్ణ సేవా సమితిలో వ్యవస్థాపకులు కాటూరి వెంకటేశ్వరరావు,మంతెన సత్యనారాయణరాజు సహకారంతో 2024-25 విద్యా సంవత్సరంలో 10 వ తరగతిలో ప్రథమ ,ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతి, స్వామి వివేకానంద సాహిత్యం ,బ్యాగ్ ను అందజేశారు.ఈ ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పెనుమెత్స బాపిరాజు, కాటూరి బాజి, కృష్ణమూర్తి, ఆలపాటి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు

## రాతి ముఖమండపం నిర్మాణానికి విరాళాలు



అద్దంకి, మేజర్‌న్యూస్: శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి రాతి ముఖమండపం నిర్మాణానికి దాతలు వేర్వేరుగా నగదు విరాళాలు అందిం చారు. అద్దంకి పట్టణం కాకానిపాలెంకు చెందిన మానికొండ నాగేశ్వరరావు- ఆదిలక్ష్మి, నాగరాజు శారద దంపతులు రూ.1.30 లక్షలు విరాళం అందిం చారు. అదే పాలెంకు చెందిన నరిశెట్టి నారాయణరావు - దేవకి దంపతులు రాతిముఖమండపం నిర్మాణానికి రూ. 1,01,116లు అందించారు. శింగరకొండ నివాసి కొండి ఆంజనేయులు-హరిప్రియ దంపతులు రూ.1,01,116లు విరాళం అందించారు. ఆమేరకు సహాయ కమిషనర్ ఎం తిమ్మానాయుడు సదరు నగదుకు రశీదు దాతలకు అందించి స్వామి వారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలు అందించారు.

## 'చట్ట పరమైన చర్యలకు ఉపక్రమించవలసి ఉంటుంది'



బాపట్ల, మేజర్‌న్యూస్: భావ పురి శ్రీ మత్సుందర వల్లి రాజ్యలక్ష్మి సమేత క్షీర భావన్నారాయణ స్వామి వారి దేవాలయ జీర్ణోధ్ధరణ నిమిత్తం భావ దేవుని భక్తులు హిం దూ సమాజం నుండి సుమారు కోట్ల రూపాయలలో విరాళము లను దేవాలయము తరఫున ఒక కమిటీగా ఏర్పడిన వారు వసూలు చేసి యున్నారు. దేవాలయ జీర్ణోధ్ధరణ క్రతువు పూర్తయి కూడా సుమారు రెండు సంవత్స రములు అవుతున్నా సదరు విరాళముల వివర ములను ఇంతవరకు బహిరంగపరచలేదని శనివారము విన్నకోట సత్యప్రసాద్ నివాసంలో ఆయన తెలియజేశారు. ఎవరు అడిగినా సమా ధానము లేదు. సదరు విరాళములను కేవలము దేవాలయ జీర్ణోదర ణకు మాత్రమే వినియోగిం చుటకు భావ దేవుని భక్తులు, దాతలు ఇచ్చి ఉన్నారు. అయితే సదరు విరాళములను భక్తుల ఉద్దేశము, మనోభావా లకు విరుద్ధంగా విని యోగం జరిగినట్లుగా భక్తులు చర్చించు కుంటున్నారు. ఇదే విషయ మును నేను దేవాలయ కార్య నిర్వహణ అధికారిని ప్రశ్నించ గా సదరు విరాళముల సేకరణ కు దేవాదాయ శాఖకు గాని, తనకు గాని సంబంధం లేదని ఒక ప్రైవేట్ కమిటీ వారు వాటిని సేకరించి యు న్నారని కావున విరాళముల విషయమై నేను ఏమీ చెప్పనవసరం లేదని చెప్పారు. కావున దేవాల య జీర్ణోధ్ధారణకు భక్తుల నుండి విరాళములు వసూలు చేసిన కమిటీ, అందుకు సంబంధిం చిన వారు వెంటనే సదరు విరాళముల వివరా లను దాతలు, భక్తులకు బహిరంగపర చవలె ను. లేనియెడల అందుకు బాధ్యులపై చట్టప రమైన చర్యలకు ఉపక్రమించవలసి ఉంటుంది. ఈ విషయమై ప్రభుత్వం విచారణకు ఆదేశించవలసినదిగా ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి ని కోరుచున్నాము అని తెలియజేశారు.

## నూకతోటి కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు





పెద్ద చెర్లోపల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముద్దపాడు గ్రామం లోని మాలపల్లికి చెందిన నూక తోటి పవన్ కళ్యాణ్ 22( పోలీస్) మావో యిస్టుల దాడిలో మృతి చెందారు. శని వారం రాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు తుల్లిబిల్లి అశోక్ బాబు, అఖిలభారత మాల సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకులు యర్రజాల బాలనారా యణ అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదలవాడ బాల గురవయ్య ఉమ్మడి ప్రకాశం జిల్లా మాలల జేఏసీ ప్రధాన కార్యదర్శి కొటికల ప్రకాశం జిల్లా మాల జేఏసీ ఉపాధ్యక్షులు కలవకూరి శాంతరాజు, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు దాసరి చెన్నకేశవలు, ప్రకాశం జిల్లా మాల ఉద్యోగుల సంఘం జాయింట్ సెక్రెటరీ స్వర్ణ యానాది, టి.శ్రీకాంత్, ప్రకాశం జిల్లా జేఏసీ నాయకులు క్రాంతి, రాజు కనిగిరి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కార్యదర్శి కోటపాటి రమణ, ఉపాధ్యాయులు స్వర్ణ రంగనాయకులు, నూక తోటి పోతయ్య, నాయకులు పాల్గొని పవన్ కళ్యాణ్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనం తరం కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు ప్రభుత్వం అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. తన కుటుంబానికి శాశ్వత నివాసం ఏర్పాటు చేయాలని, కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి అండగా నిలబడాలని ఈ సందర్భంగా కోరారు. భవిష్యత్తులో బాధితు కుటుంబానికి మాల ఉద్యోగ సంక్షేమ సంఘం, రిపబ్లిక్ అని పార్టీ ఆఫ్ ఇండియా మాలల జేఏసీ అండగా నిలబడుతుందని భరోసా ఇచ్చారు.

## నిశ్చితార్థ వేడుకల్లో కదిరి పార్థసారధి



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: శనివారం ఒంగోలు హెూటల్ మౌర్య గ్రాండ్ పం క్షన్ హాలు నందు ఒంగోలు పట్టణానికి చెందిన లింగిశెట్టి శ్రీనివాసరావు కుమార్తె పావని, వెంకటసాయి నిశ్చితార్థ వేడుక ల్లో కదిరిబా బురావు విద్యాసం స్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్ధసారధి పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్ధసారధి వెంట పలువురు అభిమానులు స్థానికులు పాల్గొన్నారు.



## వీర జవానుకు ఉపాధి కూలీలు నివాళి

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల పాకిస్తాన్ యుద్ధంలో పోరాడుతూ ప్రాణాలను కోల్పోయిన తెలుగు జవాన్ మురళీ నాయకు శనివారం చీరాల మండల ఉపాధి కూలీలు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా తేళ్ళ రాంబాబు మాట్లాడుతూ దేశంపై మక్కువతో చిన్న వయస్సు లో ఆర్మీలో చేరిన జవాన్ ను మనం కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. దేశం కోసం యుద్ధం చేసి భారత దేశ ప్రజల గుండెల్లో గొప్ప వక్తిగా నిలిచిన మురళి నాయక్ కు టుంబానికి ఆ భగవంతుడు అండగా వుండాల ని ప్రభు త్వాలు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమ ములో నూనె చినబ్బాయ్, దుడ్డు యాకోబు, మహిళలు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ వైసిపి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా శనివారం చెన్నైనగరంలోని షాలింగ్లూరు ప్రాంతంలో మండలానికి చెందిన వైసిపి నాయకులు స్థానిక ఫాతిమా వృద్ధాప్య ఆశ్రమంలో కేక్ కటింగ్ చేసి పలువురు వృద్ధులకు పండ్లు కాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా వైసిపి నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉండి అన్నివిధాలా సహకరిస్తూ వైసిపి అభివృద్ధికి తీవ్రకృషిచేస్తున్న దద్దాల నారాయణ ప్రజల ఆశీస్సులతో అన్నిరంగాల్లో రాణించాలని తెలిపి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతు న్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో పులి రామచంద్రారెడ్డి, మితికేల వరుణ్ కుమార్, మర్రి రమేష్, పలువురు మండలానికి చెందిన వైసిపి అభిమానులు ఉన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీదేవిని కలసిన పరసు విజయ్



పామూరు, మేజర్ న్యూస్: ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవిని విజయ్ మొబైల్ షాప్ అధినేత పరసు విజయ్ సన్మానించారు. విజయ వాడలోని శ్రీదేవి క్యాంపు కార్యాలయంలో శనివారం గౌరవప్రదంగా కలిసి చిత్రపటాన్ని అందజేసి సన్మానించారు. ఎస్సీ కార్పొరేషన్ కింద విడుదలవుతున్న రాయితీ రుణాలపై చైర్మన్ శ్రీదేవితో ముచ్చటించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి దరిచేరేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని పరుసు విజయ్ కు వివరించారు.



## గార్లపాటి డెంటల్ కేర్‌ను ప్రారంభించిన మంత్రి అనగాని

చెరుకుపల్లి, మేజర్ న్యూస్: మండలంలోని గుళ్ళ పల్లి గ్రామం జయలక్ష్మి కాంప్లెక్స్ లో నూతనంగా నిర్మించిన గార్లపాటి డెంటల్ కేర్ ను శనివారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని గార్లపాటి డెంటల్ కేర్ హాస్పిటల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, పూషడుపు కుమార్ స్వామి, తాత ఏడుకొండలు, కేసన రామకృష్ణ, గుడ్డిపాటి వెంకట్, ఎం ఆర్ కే మూర్తి, దివి రాంబాబు, మండల తాతాజీ, వీరంకి వెంకట శివ, సొంటి కోటయ్య, నాగుల నరేంద్ర, రావూరి అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో మంత్రి అనగాని



నగరం, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని పూడి వాడలో వేంచేసియున్న శ్రీ రుక్మిణీ సత్యభామారాజ్యలక్ష్మి ఆండాళ హనుమ దాళ్వారాచార్య సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి 78వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శత వసంత ప్రతిష్టామహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు. శనివారం దేవస్థానంలో నిర్వహించిన మహా కుంభాభిషేక ద్వాదశకుండాత్మకహవన సహిత అష్టసప్తతితమలో పాల్గొన్నారు. ఆలయంలో నిర్వహించిన విశేష పూజల్లో అనగాని పాల్గొన్నారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు, గ్రామ ప్రజలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఆయిల్ ఫిల్లింగ్ స్టేషన్



నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సిరిపూడి లో నూతనంగా ఏర్పాటు చేసిన విశ్వకర్మ ఫిల్లింగ్ స్టేషన్ రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ శనివారం ప్రారంభిం చారు. వినియోగదారులకు ఎల్లవేళలా పెట్రోలు, డీసెల్ అం దుబాటులో వుంటుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసికోవాలని అనగాని అన్నారు. కార్యక్ర మంలో ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ వాసవీ కళ్యాణ మండపంలో పట్టణానికి చెందిన జొన్నలగడ్డ వెం కట సుబ్బారావు కుమారుడు చి.వెంకట సంపత్ కుమార్, సాయిగణిత వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలి యచేశారు. కార్యక్రమంలో పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# మహోన్నత వ్యక్తి కామ్రేడ్ ఎనుబరి పురుషోత్తం



కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక దర్శి చెంచయ్య భవన్ నందు శనివారం ఎస్టియు రాష్ట్ర మాజీ అధ్యక్షులు, సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ ఎనుబరి పురుషోత్తం 35వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన ఎరువారిపల్లి గ్రామంలో పుట్టి ఉన్నత చదువులు చదివి కమ్యూనిజం సిద్ధాంతాలపై అభిమానంతో కమ్యూనిస్ట్ పార్టీలో చేరి ప్రజలకు, పార్టీకి ఎనలేని సేవలు అందించిన వ్యక్తి కామ్రేడ్ పురుషోత్తం అని అన్నారు. గుజ్జుల యల్లమందరెడ్డి, కాకుమాను వెంకటేశ్వర్లు ఇలా ఎందరో కమ్యూనిస్టులతో కలిసి ఆయన పని చేయటం వారి అందరి కృషి ఫలితంగా కనిగిరి ప్రాంతంలో ఎర్రజెండా రెపరెపలాడిన విధానం ఆనాడు కమ్యూనిస్టుల ఐక్యతకు మార్గదర్శకంగా నిలిచారన్నారు. కమ్యూనిజం అనేది గొప్ప విలువలతో కూడుకున్నదని వారిని ఆదర్శంగా తీసుకుని నేడు యువ నాయకులు కమ్యూనిజం సిద్ధాంతాలను, భావాలను పునికి పుచ్చుకొని సమసమాజ శ్రేయస్సు కొరకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యాసీన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై.రవీంద్రబాబు, మండల కార్యదర్శి జిపి రామారావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతల ప్రభాకర్, మౌలాలి, పందిటి మోహన్, గులాం, మీరావలి, ఖాసిం పీరా, పుట్టా సుబ్బారావు, మాచపల్లి పూర్ణచంద్ర రాజు, తదితరులు పాల్గొన్నారు.

## చదువే అభివృద్ధికి మూలం : న్యాయవాది ధనలక్ష్మి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: వెనుకబడిన వర్గాల వారికి వారి చదువే అభివృద్ధికి మూలం అని ప్రముఖ న్యాయవాది నేలటూరి ధనలక్ష్మి పేర్కొన్నారు. పేర్నమిట్ట శాంతినగర్ కామ్రేడ్ నూకతోటి కోటయ్య కళా ప్రాంగణం ఆవరణలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి విద్యా శిబిరాన్ని శనివారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండవ సంవత్సరం ఈ వేసవి ఉచిత విద్యా శిబిరం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. మ్యాథమెటిక్స్, ఇంగ్లీష్ తదితర సబ్జెక్టులతో పాటు చిన్నారులు కరాటే, పెయింటింగ్ వంటి వాటిలో కూడా శిక్షణ ఇవ్వడం ప్రశంసనీయమని, దీనితో పాటు ఉదయాన్నే విద్యార్థులకు అల్పాహారం అందించడం ఆదర్శవంతమైన కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమానికి స్టడీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ నూకతోటి రవి కుమార్ నేతృత్వం వహించగా సిఎస్ఆర్ శర్మ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ సాల్మన్, స్టడీ సెంటర్ ఉపాధ్యాయులు కళ్యాణ్, రామాంజనేయులు, కైలా అనురాధ, టైక్వాండో సీనియర్ కోచ్ ఎరిచర్ల కోమల శ్రీనివాసరావు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురించిన పుస్తకాన్ని న్యాయవాది ధనలక్ష్మికి అందజేశారు.

## యూట్యూబ్ న్యూస్ చానల్స్ మజ్జిగ పంపిణీ



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్ ఆఫ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంతనూతలపాడు బస్టాండ్ సెంటర్ వద్ద శనివారం మజ్జిగ పంపిణీ కార్యక్రమమును నిర్వహించారు. వైజె ఏఏ పి జిల్లా అధ్యక్షులు పోలుబోయిన వెంకట శివ కృష్ణ ఆధ్వర్యంలో వైజె ఏఏపీ ప్రకాశం జిల్లా సెక్రెటరీ ఇస్తర్ల శ్రీనివాసరావు సహాయంతో సుమారు ఐదు వందల మందికి మజ్జిగ పంపిణీ చేపట్టారు. యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్ ఆఫ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు పోలుబోయిన వెంకట శివ కృష్ణ మాట్లాడుతూ ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని, ప్రయాణికుల కొరకు మజ్జిగ ఏర్పాటు చేసినట్టు అదేవిదంగా, త్వరలో అన్ని మండలాలలో ఇదే విధంగా ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జై జనం పార్టీ సంతనూతల పాడు నియోజకవర్గం ఇంచార్జి చావలి రాంబాబు, వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు, సెక్రెటరీ శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ మధురశ్రీ కవి, కోశాధికారి గణేష్ బాబు, పలు పార్టీల ప్రతినిధులు సంకె సుబ్బారావు, మేళం సూర్య, కొప్పోలు శ్రీనివాసరావు, మార్పుడి శ్రీనివాసరావు, మార్పుడి రమేష్, కారుమంచి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దద్దాల జన్మదిన వేడుకలు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యలూరివారిపల్లె గ్రామపంచాయతీ ప్రధమపౌరుడు,వైసిపి జిల్లాప్రధానకార్యదర్శి ముత్యాలనారాయణరెడ్డి(సర్పంచ్) అధ్వర్యంలో కనిగిరి వైసిపి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ జన్మదిన వేడుకలను బెంగుళూరు నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముత్యాల నారాయణరెడ్డి,పలువురు నాయకులు అభిమానుల ఆనందోత్సాహాల మద్య కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు పంచుకుని పలువురికి పంచిపెట్టారు. ఈసందర్భంగా ముత్యాల నారాయణరెడ్డి మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటం వైసిపి అధిష్టానం చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తూ అనతికాలంలోనే నియోజకవర్గ ప్రజల అభిమానాన్ని పొంది కార్యకర్తలకు అండగా నిలిచి ఆర్థిక చేయూతనిచ్చి నేనున్నానంటూ భరోసా కల్పించినేత దద్దాల నారాయణ అని జన్మదిన శుభాకాంక్షలు తెలువుతు న్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాల నారాయ ణరెడ్డి, యస్.శివారెడ్డి, డబుల్ రెడ్డి, రమణారెడ్డి, పలువు రు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌లో ప్రజా సమస్యలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని మంగమూరు రోడ్డులో మర్రిచెట్టు దగ్గర సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజల సమస్యల గురించి అడిగి తెలుసుకొని వారి దగ్గర నుండి ఎమ్మెల్యే విజయ్ కుమార్ అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణంలో ఎమ్మెల్యే ఇంటూరి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పెదపట్ట పుపాలెం పంచాయతీలోని పల్లెపాలెంలో జరిగిన శ్రీసీతా రాముల కళ్యాణ మహోత్సవంలో కందుకూరు శాసనస భ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శనివారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకి వేద పండితులు ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీసీతారాముల ఆశీస్సులతో నియోజక వర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురా రోగ్యాలతో ఉండాలని కోరుకున్నానని, ముందుగా ఎమ్మెల్యే కి గ్రామస్తులు, పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు.

## వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే ఉగ్ర



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణం వి.ఆర్.నగర్ నందు బండారు చినలక్ష్మయ్య కుమార్తె వివాహ వేడుకల్లో శనివారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొని పెండ్లికుమార్తెను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర వెంట జిల్లాషిప్ సొసైటీ అధ్యక్షుడు తోడేటి గోపి, బొబ్బూరి రమేష్, బండారు వెంకటరామయ్య, బత్తుల వెంకటాద్రి, ఆదినారాయణ, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని కొంగలవీడు రోడ్డులో ఉలాపు కృష్ణయ్య కుమారుడు చి.చంద్రశేఖర్, లక్ష్మిరమ్యలకు జరిగిన కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, ఉలాపు బాలచెన్నయ్య, బొజ్జా రంగనాథ్, అబ్బు ఓబయ్య, కడియం శేషగిరి, పసుపులేటి శ్రీనివాసులు, గులాం గోవింద్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


జన్మదిన శుభాకాంక్షలు
దర్శి నియోజకవర్గ ప్రజల అభిమాన నేత,
పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి,
నిత్యశ్రామికులు, మా డైనమిక్ లీడర్
డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ గారికి
హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
R. Lalitha Kumari
APD, Darsi Cluster
Boyina Murali
APO, MGNREGS, Darsi
Chamidisetty Yogiramaiah
I/c EC, MGNREGS Darsi
Ankam Kalyani
APO, MGNREGS,Donakonda
P. Ramesh Babu
JE(CIVIL), MGNREGS, Donakonda
Thagaram Devaiah
APO, MGNREGS, Kurichedu
Talapati Chinna Chennaiah
JE(CIVIL), MGNREGS, Kurichedu
Thippabathina Venkata Rao
APO, MGNREGS, Mundlamuru
Guntupalli Sivaramakrishna
EC, MGNREGS, Mundlamuru
Kakunuri Venkateswarlu
APO, MGNREGS, Thalluru
Nuthalapati Nageswara Rao
I/c EC, MGNREGS, Thalluru


దర్శి నియోజకవర్గ ప్రజల అభిమాన నేత,
పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి,
డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ గారికి
హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
యం. వెంకటేశ్వర్లు
ఏ.ఈ., పి.ఆర్.
ముండ్లమూరు
ఏ. హనుమాన్‌బాబు
ఏ.ఈ., ఆర్.డబ్ల్యూ.ఎస్.
ముండ్లమూరు
మాలంపాటి
వెంకటేశ్వరరావు
ఏ.ఈ., పి.ఆర్., దర్శి
కే. వెంకట్రావు
ఏ.పీ.ఓ., ముండ్లమూరు


జన్మదిన శుభాకాంక్షలు
దర్శి నియోజకవర్గ ప్రజల అభిమాన నేత,
పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి,
నిత్యశ్రామికులు, మా డైనమిక్ లీడర్
డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గారికి
హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
కూరపాటి నారాయణస్వామి
సర్పంచ్, శంఖరాపురం
మందలపు తిరుపతిరావు
మండల టిడిపి నాయకులు
శంఖరాపురం
చాగంటిహనుమంతరావు
టిడిపి నాయకులు, తూర్పు కంభంపాడు
కిలారి ఆంజనేయులు
మండల తెలుగుయువత నాయకులు
నూజిల్లపల్లి
బొప్పూడి వీరాంజనేయులు
నీటి సంఘం అధ్యక్షులు, బొప్పుడివారిపాలెం
నాగండ్ల వెంకట రమణ
మండల తెలుగుయువత
మాజీ అధ్యక్షులు, ఈదర
జంపని శ్రీను
మాజీ యం.పి.టి.సి.,
మక్కెనవారిపాలెం
కంచుమాటి శ్రీనివాసరావు
డి.సి. అధ్యక్షులు, వేములబండ
బేతపూడి రామారావు
మండల టిడిపి నాయకులు

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## నేడు ఒంగోలుకు ఎంపి మాగుంట రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి నేడు ఒంగోలు నగరానికి రానున్నట్లు మాగుంట కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. సాయంత్రం 5 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 6 గంటలకు ఒంగోలులో స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. 7 ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 12వ తేదీన ఉదయం 8 ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 11కి ఒంగోలులో ప్రకాశం భవనం ఆవరణలోని ప్రజా సమస్యల పరిష్కార సమావేశ మందిరంలో జరుగు జిల్లా సమీక్షా కమిటీ (డి.ఆర్.సి.) సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.



## 63 మంది క్విస్ విద్యార్థులకు ఎంఎన్‌సిలో ఉద్యోగాలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు క్విస్ కళాశాలలో వివిధ విభాగాల్లో చదువుతున్న 63 మంది విద్యార్థులు ప్రముఖ బహుళ జాతి సాఫ్ట్ వేర్ సంస్థ కోఫోర్గ్‌లో ఉద్యోగాలు సాధించినట్టు కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ సెల్ విభాగాధిపతి డాక్టర్ జగదీష్ తెలియజేశారు. కంపెనీకి చెందిన పలువురు విభాగాధిపతులు క్విస్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు చేశారు. దాంట్లో భాగంగా విద్యార్థులకు రాత పరీక్ష, టెక్నికల్ రౌండ్స్, హెచ్‌ఆర్ రౌండ్లు నిర్వహించి 63 మందిని ఎంపిక చేశారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకి క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ సూర్య కళ్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ గాయత్రి, ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి హనుమంత రావు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్‌కి సంబంధించి విద్యార్థులకి ప్రత్యేక శిక్షణ అందిస్తామని, ప్రతి ఒక్కరు ఉద్యోగాలు సాధించేలా ప్రత్యేక శ్రద్ధతో శిక్షణ అందిస్తున్నామని కళాశాల యాజమాన్యం తెలియజేసింది.



## పాక్‌పై భారత్ యుద్ధం గెలవాలని బిజెపి పూజలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని కొత్తపట్నం బస్టాండ్ దగ్గర ఉన్న శివాలయంలో భారత్ పాకిస్థాన్ల మధ్య జరుగుచున్న యుద్ధంలో భారత్ విజయం సాధించాలని కోరుతూ భారత్ జవాన్లు, నరేంద్ర మోడీ గోత్ర నామాలతో బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద యెత్తున పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యోగయ్య మాట్లాడుతూ గత మూడు రోజులుగా జరుగుచున్న యుద్ధంలో భారత దేశం పాకిస్థాన్‌లో ఉన్న టెర్రరిస్టు క్యాంపుల దాదాపు అన్ని ప్రధాన ఎయిర్ పోర్టులు, పాకిస్థాన్‌లో ఉన్న ఏంటి మిస్సైల్ సిస్టమ్‌లు ధ్వంసం చేయటం జరిగిందన్నారు. దాదాపు 50 శాతం యుద్ధం పాకిస్థాన్ ప్రజలపైన ఒక్క బుల్లెట్ వేయకుండానే ముగిసింది అన్నారు. భారత దేశ గ్రామాలపైన దాడి చేయటం దుర్మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా అధ్యక్షులు శెగ్గెం శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు శివా రెడ్డి, రాయపాటి అజయ్ కుమార్, సీతా రామయ్య, జిల్లెళ్ళమూడి రమాదేవి, విజయా రావు, రాజ శేఖర్, దామోదర్, రాజేష్ వర్మ, గుట్టం రంగనాథ్, దనిసెట్టి రాము, సంజీవ్ కుమార్, ఈమని బలరాం, సుబ్బారావు, వెంకటరావు, వెంకట్, తిరుమలరావు, భక్తులు పాల్గొన్నారు.

# నేరాలను నియంత్రించాలి

- నేరం చేసిన ప్రతి నిందితుడికి శిక్ష పడాల్సిందే
- పోలీస్ అధికారులు నైపుణ్యం పెంపొందించుకోవాలి
- ఒక్కరోజు శిక్షణలో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రతి పోలీసు స్టేషన్లలో నమోదవుతున్న కేసుల్లో నిందితులకు శిక్షలు పడాలంటే దర్యాప్తు అధికారులు నేర స్థలం నుండి శాస్త్రీయ పద్ధతిలో ఆధారాలను సేకరించడం, వాటిని పరీక్షల కొరకు ఫోరెన్సిక్ ల్యాబ్ లకు పంపడం చాలా ముఖ్యమని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. జిల్లాలో పని చేస్తున్న దర్యాప్తు అధికారులకు ఫారెన్సిక్ ఎవిడెన్స్ మేనేజ్మెంట్‌పై ప్రముఖ నిపుణులచే ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిధిగా హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ మాట్లాడుతూ ప్రతి దర్యాప్తు అధికారి మంచి నైపుణ్యం కలిగి ఉండాలన్నారు. నేరం జరిగే తీరు ఆధారంగా కొన్ని క్లిష్టతరమైనదిగా, మరికొన్ని సులభతరంగా ఛేదించే విధంగా ఉంటాయని, కానీ ఒక నేరం జరిగిన తీరును బట్టి ఏ విధంగా జరిగింది, దానిని ఎవరు చేశారు, నేరానికి దారి తీసిన అంశాలు మొదలైనవి తెలుసుకునేందుకు ప్రతి పోలీసు అధికారి సంపూర్ణ నిష్ణాతుడు కావాలని, నేర స్థలం నుండి ఆధారాలను శాస్త్రీయ పద్ధతిలో సేకరించడం, వాటిని ప్యాకింగు చేయడం, పరీక్షల కొరకు సకాలంలో ఫోరెన్సిక్ ల్యాబ్ లకు పంపడం చాలా ముఖ్యమైన విషయమన్నారు. నేర స్థలంలో డి.ఎన్.ఏ, రక్త నమూనాలు, మానవ అవయవాలు, వెంట్రుకలు, నార్కోటిక్స్, మత్తు పధార్ధాలు, వివిధ రకాల విషాలు, సైబర్ నేరాలలో పాటించవలసిన అంశాలు, ఆడియో, వీడియో, వివిధ పత్రాలు,భౌతిక సాక్ష్యాధారాలును ఏవిధంగా సేకరించాలి, ప్యాకింగ్, నిల్వ, భద్రపరచడం, లెటర్ ప్రిపేర్, ఫోరెన్సిక్ ల్యాబ్ నుంచి నివేదికను పొందే విధానం పాటించవలసిన మెలకువలు గురించి తెలిపారు. సేకరించిన సాక్షాధారాలను ఏ విధంగా భద్రపరచాలి, భద్రపరిచిన వాటిని ఫారెన్సిక్ ల్యాబ్‌లకు పంపే సమయంలో ఎలా ప్యాకింగ్ చేయాలి. ఆ ఆధారాల ద్వారా ఎలాంటి సమాచారం కోరుకుంటున్నమో ఎలా తెలియజేయాలి వంటి అంశాలను గూర్చి విపులంగా వివరించారు. సాక్షాల సేకరణలో చేయకూడని పొరపాట్లు గురించి విపులంగా విశదీకరించారు. నిపుణులు తెలియజేసిన అంశాలకు గురించి, పోలీస్ అధికారులు వారికున్న సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, డిఎస్పీలు శ్రీనివాసరావు, లక్ష్మి నారాయణ, నాగరాజు, సాయి ఈశ్వర్ యశ్వంత్, ఎస్‌బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, డిసిఆర్‌బి సిఐ దేవ ప్రభాకర్, ఐటి కోర్ సీఐ సూర్యనారాయణ, మంగళగిరి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ నిపుణులు పి.కల్పన, కె.రవికుమార్, కె.శిరీష, పి.కల్పన సీఐలు, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలసిన స్వచ్ఛంద సేవా సంస్థ కరిముల్లా బేగ్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పొదిలికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు, సామాజిక సేవకులు, హబీబుల్లా బేగ్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మొగల్ కరిముల్లా బేగ్‌లు శనివారం ప్రకాశం భవనంలో జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియాను మర్యాదపూర్వకంగా కలిశారు. త్వరలో జరిగే హబీబుల్లాబేగ్ సేవా సంస్థ 8వ వార్షికోత్సవానికి ఆమెను ఆహ్వానించారు. ఆమె రావడానికి సుముఖత వ్యక్తం చేశారు. సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హై కలెక్టర్‌కి విన్నవించారు. పొదిలిలో గత ఏడేళ్లుగా తల్లిదండ్రులు లేని విద్యార్థులకు, పదో తరగతి, ఇంటర్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు హబీబుల్లా సేవా సంస్థ ద్వారా అందజేస్తున్నారు. వివిధ సందర్భాలలో సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ప్రతినిత్యం నిరుపేదలకు అల్పాహారం సమకూరుస్తున్నారు. సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను తెలుసుకున్న కలెక్టర్ కరీముల్లా బెగ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. సమాజాభివృద్ధికి మీలాంటి వారి సేవలు ఎంతైనా అవసరమని ఆమె చెప్పారు. ఆయన వెంట యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమోజు శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ హై, జిల్లా కోశాధికారి ఎన్. చిన్న స్వామి, జిల్లా కార్యదర్శిలు నల్లూరి వెంకటేశ్వరరావు, ఎం .బాలరాజు, సిహెచ్ ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశానికి హాజరైన శిద్దా సుధీర్‌కుమార్



దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలో జరిగిన గృహప్రవేశ కార్యక్రమంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు తనయుడు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మాజీ సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ పాల్గొన్నారు. ఆర్యవైశ్య ప్రముఖులు టిడిపి నాయకులు దేవత మహానంద గృహప్రవేశ కార్యక్రమంలో సుధీర్ కుమార్ పాల్గొన్నారు. సుధీర్ కుమార్ సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం సుధీర్ కుమార్‌ను పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.

## డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలని డివైఎఫ్ఐ నిరసన




ఒంగోలు, మేజర్‌న్యూస్: భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డివైఎఫ్ఐ అభ్యర్థులతో కలిసి జిల్లా గ్రంథాలయం నుంచి ర్యాలీగా వచ్చి కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు డివైఎఫ్ఐ నగర కార్యదర్శి దానియేలు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె. బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగులు పోరాట ఫలితంగా డీఎస్సీ నోటిఫికేషన్ సాధించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఏడు సంవత్సరాల తర్వాత విడుదలైన నోటిఫికేషన్‌కు నిరుద్యోగులు సన్నద్ధం అవ్వడానికి, పరీక్షకు కనీసం 90 రోజులను సమయం లేకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం టెక్నికల్ సమస్యలను త్వరగా పరిష్కరించాలని మన రాష్ట్రంలో కూడా 47 సంవత్సరాల వరకు వయోపరిమితి పెంచాలని ఒకే పేపర్ జిల్లా అంతట నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డీఎస్సీ అభ్యర్థులతో కలిసి ఆందోళన పోరాటాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర కమిటీ సభ్యులు టీ.నవీన్, రాజు, సుబ్బారావు, జానీ, పార్వతి,సువర్ణ తదితరులు పాల్గొన్నారు.






దర్శి నియోజకవర్గ ప్రజల అభిమాన నేత,
పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి,
డాక్టర్ **గొట్టిపాటి లక్ష్మీ** గారికి
హృదయపూర్వక **జన్మదిన** శుభాకాంక్షలు

**ఎల్. క్రిష్ణమూర్తి**
యం.పి.డి.ఓ., మండల ప్రజా పరిషత్, దర్శి

**ఎ. సుధాకర్‌రావు**
డిప్యూటీ యం.పి.డి.ఓ., మండల ప్రజా పరిషత్, దర్శి

**ఎస్. సత్యనారాయణ**
సీనియర్ అసిస్టెంట్, దర్శి

**రాఫా**
జూనియర్ అసిస్టెంట్

**జి. అంజనీకుమార్**
టైపిస్ట్, దర్శి

**జె.వి. రమేష్‌బాబు**, యం.సి.ఓ., దర్శి

**దర్శి మండల పంచాయితీ కార్యదర్శులు**

| | | |
|---|---|---|
| **ఏ. ఆదిలక్ష్మిదేవి**<br>బండివెలిగండ్ల | | |
| **పి. పవన్‌కుమార్**<br>మారేడుపల్లి | **రవీంద్రారెడ్డి**<br>బసిరెడ్డిపల్లి | **ఝాన్సీరాణి**<br>బొట్లపాలెం |
| **యం. మౌనిక**<br>చందలూరు | **బి. కృష్ణారెడ్డి**<br>దేవారం | **వై. వెంకటేశ్వర్లు**<br>ఈస్ట్ వెంకటాపురం |
| **ఏడుకొండలు**<br>జముకులదిన్నె | **డి. శ్రీనివాస్‌రెడ్డి**<br>కొర్లమడుగు | **షేక్ ఖాదర్‌బాషా**<br>లంకోజనపల్లి |
| **కె. చంద్రమోహన్**<br>పాపిరెడ్డిపాలెం | **శ్రీనివాసరావు**<br>పెద ఉయ్యాలవాడ | **యం. రామాంజనేయులు**<br>పోతకమూరు |
| **ఎ. శ్రీనివాసరావు**<br>పోతవరం | **ఎన్. దేవదానం**<br>రాజంపల్లి | **జి. హరితకుమారి**<br>రామచంద్రాపురం |
| **జి. కాశీనాయక్**<br>సమంతపూడి | **ఎస్.కె. జహీర్ అహ్మద్**<br>తానం చింతల | **జి. నాగార్జున**<br>త్రిపుర సుందరిపురం |
| **ఏ. శ్రీనివాస్‌రెడ్డి**<br>తుమ్మెదలపాడు | **జె. చక్రవర్తి**<br>వెంకటచలంపల్లి | **ఇ. నాగార్జున**<br>యర్రోబనపల్లి |


జన్మదిన శుభాకాంక్షలు
దర్శి నియోజకవర్గ ప్రజల అభిమాన నేత,
పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి,
నిత్యశ్రామికులు, మా డైనమిక్ లీడర్
డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ గారికి
హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
మీరు నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో
వర్ధిల్లాలని ఆ భగవంతుని కోరుకుంటూ...
HAPPY Birthday
MADAM
వడ్లమూడి వెంకటాద్రి
తెలుగుదేశం పార్టీ నాయకులు
వడ్లమూడి వెంకటేశ్వర్లు
తెలుగుదేశం పార్టీ నాయకులు
వైస్ యం.పి.పి., మల్లంపేట

# నూతన రథం పరీక్ష అమలు విజయవంతం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి భావపురి శ్రీ మత్సుందర వల్లి రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీర భావన్నారాయణ స్వామి వారి రథోత్సవానికి నిర్వహించిన రథం పరీక్ష అమలు విజయవంతంగా పూర్తయింది. భక్తుల సహకారం, నిర్వాహకుల సమన్వయం, పోలీసులు, సేవా సంఘాల అంకితభావంతో ఈ కార్యక్రమం శాంతి యుతంగా జరిగింది. రథాన్ని లాగేందుకు వచ్చిన భక్తుల ఉత్సాహం, భక్తి భావం చూడముచ్చటగా ఉంది. ఈ నెలలో 12.05.2025 వ తేదీన జరగబోవు స్వామి వారి రథోత్సవాన్ని మరింత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకుందామని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు నరేంద్ర వర్మ మాట్లాడుతూ భావపురి శ్రీ మత్సుందర వల్లి రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీర భావన్నారాయణ స్వామి 1432 వ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామని నూతన రథంతో ఈ సంవత్సరం నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలకు ప్రత్యేకత సంతరించుకుందని తెలిపారు. సోమవారం మే 12వ తారీకు బావ దేవుని సాయంత్రం నాలుగు నుండి ఆరు గంటల మధ్య నూతన రథంలో భక్తులకు దర్శనం ఇస్తారని తెలిపారు. ఇది బాపట్ల ప్రజలకు ఒక అదృష్టంగా నూతన రథం పై భావ దేవుని తిలకించి మహాభాగ్యం కలగటం అనేది సంతోషమైన విషయమని అన్నారు. ప్రజలంతా సంతోషాన్ని పంచుకుంటూ భావదేవుని ఆశీస్సులు పొందాలని. ఈ రథోత్సవానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రెవెన్యూ మంత్రి అనగానే సత్యప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, చీరాల శాసనసభ్యులు ఎంఎం కొండయ్య, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు, రథోత్సవ కార్యక్ర మంలో పాల్గొంటారని వేలాదిగా భక్తులు తరలిరా వాలని కోరారు. దేవుని కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు. పావు దేవుని మనసారా కలుద్దామని మన ప్రాంత మంతా కూడా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని రైతుకి ఎటువంటి నష్టం లేకుండా ధనసిరులతో, పాడిపంటలతో విరజిల్లాలని ఆరోగ్యంగా ఆహ్లాదంగా ఐక్యమత్యంగా ప్రజలంతా సుభిక్షులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు గోలపల శ్రీనివాసరావు, దేవాదాయ శాఖ ఉద్యోగులు, రథోత్సవ కమిటీ సభ్యులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం అండగా ఉంటుంది: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల: సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనల్లో భాగంగా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల కొరకు ప్రభుత్వమే అన్ని సమకూరుస్తుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బాపట్ల మండలం తూర్పు బాపట్ల కొండ బొట్లపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల పక్కనే ఏర్పాటు చేయనున్న ఎం ఎస్ ఎం ఈ ఎఫ్ ఎఫ్ సి (సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల, ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కలిసి శనివారం భూమి పూజ చేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఇంటి నుండి పారిశ్రామికవేత్తలను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో సూక్ష్మ, చిన్న పరిశ్రమల కొరకు ఇండస్ట్రియల్ పార్క్ నిర్మిస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పం తక్షణమే అమల్లోకి వచ్చేలా ప్రభుత్వం వేగంగా పనిచేస్తుందన్నారు. ప్రకటించిన వెంటనే భూమిని గుర్తించడం, నిర్మాణ పనులు ప్రారంభించడానికి ఏర్పాట్లు జరిగాయన్నారు. మొదటిగా బాపట్లలో 4.5 ఎకరాల భూమిలో పార్క్ నిర్మిస్తున్నట్లు వివరించారు. జాతీయ రహదారికి పక్కనే పార్క్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం నుంచి ఈ పార్క్ కి రూ.12 కోట్ల నిధులు మంజూర య్యాయన్నారు. రెండు నుంచి మూడు అంతస్తులు ఉండేలా 80 గదులు నిర్మిస్తున్నామన్నారు. ఇందులో 30 గోదాములు ఉండేలా చర్యలు తీసుకుంటు న్నామన్నారు. ఎఫ్ ఎఫ్ సి (ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్)లో ఉత్పత్తుల తయారీదారులకు అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. పొదుపు మహి ళలు, యువతీ, యువకులు ఎవరైనా ఉత్పత్తులు తయారు చేసుకుంటామని ముందుకు వస్తే వారికి కేటాయిస్తామన్నారు. అన్ని మౌలిక సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకుంటు న్నామన్నారు. రహదా రులు, విద్యుత్, భవనం, గోదాములు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఇక్కడకు వచ్చి తమ ఉత్పత్తులు ప్రారంభించడానికి అన్ని సిద్ధం చేస్తామన్నారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యువతి, యువకులను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలనుగా మార్చాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి చిన్న, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు ఎంతగానో సహకరిస్తున్నాయన్నారు. అన్ని రకాల ఉత్పత్తులకు ఫ్లాటేడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ కేంద్రంగా మారనుం దన్నారు. రైతుల సైతం తమ పంటలను నిల్వ చేసుకునేలా గోదాములు నిర్మించనున్నట్లు వివరిం చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పారిశ్రామిక రంగం గా అభివృద్ధి చేయడానికి ఉన్నత లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముం దుకు వెళ్తున్నారని చెప్పారు. పార్కుల నిర్మాణం, అందులో మౌలిక సదుపాయాలు కల్పించడం ఔత్సాహికులకు ఎంతో మేలు చేసినట్లేనన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి మౌలిక సదుపాయాలన్నీ ప్రభుత్వమే కల్పించడం అభినందనీయమన్నారు. బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, ఏపీఐఐసీ గుంటూరు జోనల్ మేనేజర్ నరసింహారావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వై రామకృష్ణ, బాపట్ల జనసేన పార్టీ సమన్వయకర్త నామన శివన్నారాయణ, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# పోలీసులు ముమ్మర తనిఖీలు

- ఒంగోలు నగరంలో 50 ప్రదేశాల్లో వాహన సోదాలు
- ప్రత్యేక పోలీసు బలగాలు, డాగ్ స్క్వాడ్‌లతో విస్తృతంగా తనిఖీలు
- ఎవరైనా నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో నేరాలు నియంత్రణ, శాంతి భద్రతలను పరిరక్షించేందుకు అసాంఘిక శక్తుల కదలికలను నిరోధించే లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఫోరెన్సిక్ శిక్షణ అనంతరం ఒంగోలు నగరంలో 50 ప్రదేశాల్లో పోలీసు అధికారులు, సిబ్బందితో కలసి డాగ్ స్క్వాడ్ బృందాలు విస్తృతమైన తనిఖీలు నిర్వహించారు. ఈ ప్రత్యేక తనిఖీల్లో భాగంగా పట్టణంలోని ముఖ్యమైన కూడళ్లలో, రహదారులపై వాహనాలు, శివారు ప్రాంతాలలో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను విచారించారు. ఈ తనిఖీలో రికార్డులు సరిగా లేని పలు మోటార్ సైకిల్, ఇతర వాహనాలను స్వాధీనం చేసుకున్న వాటిని సంబంధిత పోలీసు స్టేషన్లకు తరలించారు. ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన చట్టాన్ని అతిక్రమించి దౌర్జన్యాలు పాల్పడిన వారిని ఉపేక్షించేది లేదన్నారు. ప్రజల భద్రత, నేర నియంత్రణ దృష్ట్యా ఈ తనిఖీలు నిర్వహించామని, చట్ట వ్యతిరేక పనులకు, దొంగతనాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. అపరిచిత వ్యక్తుల సంచారం పట్ల అప్రమత్తంగా ఉండాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఏదైనా సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు లేదా డయల్ 100/112 తెలియజేయాలని అక్కడి ప్రజలను కోరారు. ఈ తనిఖీలో డిఎస్పీలు శ్రీనివాసరావు, లక్ష్మి నారాయణ, నాగరాజు, సాయి ఈశ్వర్ యశ్వంత్, సీఐలు నాగరాజు, శ్రీనివాసరావు, అజయ్ కుమార్, సుబ్బారావు, బీమా నాయక్, అస్సన్, దుర్గాప్రసాద్, వెంక టేశ్వర్లు, జగదీష్, పాండురంగారావు, మల్లికార్జున, రామకోటయ్య, సురేష్, ప్రభాకర్, రామారావు, సోమశేఖర్, శ్రీనివాసరావు, సమ్మిముల్లా, హాజరత్తయ్య, ఖాజావలి, సుబ్బారావు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.






## నేడు పలు కార్యక్రమలో పాల్గొనున్న గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి జన్మదినోత్సవం సందర్భంగాపలు కార్యక్రమంలో పాల్గొనను న్నారు. ఉదయం 6.30కి నరసరావుపేటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. 7.30కి సంతమాగులూరు అడ్డ రోడ్ నందుగల మాజీ శాసనసభ్యులు స్వర్గీయ గొట్టిపాటి నరసయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తారు. 8.30కి ముండ్లమూరు మండలం, వేంపాడు గ్రామంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానంలో పూజా కార్యక్రమంలో పాల్గొంటారు. 9.30కి దర్శి పట్టణం క్లాక్ టవర్ నందు గల స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి, స్వర్గీయ శ్రీ నారపుశెట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తారు. అనంతరం దర్శి మున్సిపల్ కార్యాలయం నందు కేక్ కట్ చేసిదర్శి మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు డాక్టర్ లక్ష్మి నూతన వస్త్రాలు పంపిణీ చేస్తారు. 11గంటలకి దర్శి పట్టణం, ఎల్‌పి రోడ్డులోని ఆమె నివాసం వద్ద జరిగే జన్మదిన వేడుకలలో పాల్గొంటారు.

## చదువే అభివృద్ధికి మూలం

**- ప్రముఖ న్యాయవాది ధనలక్ష్మి**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : వెనుకబడిన వర్గాల వారికి వారి చదువే అభివృద్ధికి మూలం అని ప్రముఖ న్యాయవాది నేలటూరి ధనలక్ష్మి పేర్కొన్నారు. పేర్నమిట్ట శాంతినగర్ కామ్రేడ్ నూకతోటి కోటయ్య కళా ప్రాంగణం ఆవరణలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి విద్యా శిబిరాన్ని శనివారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండవ సంవత్సరం ఈ వేసవి ఉచిత విద్యా శిబిరం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. మ్యాథమెటిక్స్, ఇంగ్లీష్ తదితర సబ్జెక్టులతో పాటు చిన్నారులు కరాటే, పెయింటింగ్ వంటి వాటిలో కూడా శిక్షణ ఇవ్వడం ప్రశంసనీయమని, దీనితో పాటు ఉదయాన్నే విద్యార్థులకు అల్పాహారం అందించడం ఆదర్శవంతమైన కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమానికి స్టడీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ నూకతోటి రవి కుమార్ నేతృత్వం వహించగా సి ఎస్ ఆర్ శర్మ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ సాల్మన్, స్టడీ సెంటర్ ఉపాధ్యాయులు కళ్యాణ్, రామాంజనేయులు, కైలా అనురాధ, టైక్వాండో సీనియర్ కోచ్ ఎరిచర్ల కోమల శ్రీనివాసరావు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ గురించిన పుస్తకాన్ని న్యాయవాది ధనలక్ష్మికి అందజేశారు.

## గనివానిపాడు, వాగుమడుగులలో భారీ వర్షం



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని పలు గ్రామాలలో శనివారం సాయంత్రం మూడున్నర గంట నుంచి నాలుగు గంటల వరకు ఓ మోస్తారు నుంచి భారీ వర్షం కురిసింది. గనివానిపాడు, వాగు మడుగు గ్రామాలలో భారీ వర్షం కురిసింది. గనివానిపాడు – వాగుమడుగు రహదారి మధ్యలో చప్ట కోత గురయింది. దీంతో వాహనాలు రాకపోకలకు ఇబ్బంది కరంగా మారింది. రోడ్లపై, పొలాల్లో వర్షపు నీరు చేరి కుంటలను తలపిస్తున్నాయి. కొనకనమిట్ల ప్రజానీకానికి ఈ వర్షం ఉపశమనం కలిగించింది.

## రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం



ఒంగోలు, మేజర్‌న్యూస్: రంగభుమి కళాకారుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీతలకు గణసన్మానం జరిగింది. ఈ కార్యక్రమానికి రంగభూమి కళాకారుల సంఘం అధ్యక్షులు అధ్యక్షత వహించారు. రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీతలయిన మడసల మల్లికార్జునరావు, జె.పద్మావతి, చల్లా నాగేశ్వరమ్మ షేక్ బాబు కోటేశ్వరరావు సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కీర్తిశేషులు రక్తకన్నీరు నాగభూషణం, మాదాల రంగారావు గురించి బేతంశెట్టి హరిబాబు, పి.హరిబాబు, కెవి కొండలరావు గురించి జీ.వెంకటరామయ్య, కందుకూరి వీరేశలింగం, టి.కృష్ణ గురించి కె.రాఘవులు, టంగుటూరి ప్రకాశం పంతులు, దాసరి నారాయణరావు గురించి జాలాది మోహన్ మొలకారెడ్డి గురించి వి.సంజీవరెడ్డి రాళ్ళపల్లి, ఎమ్.రవికుమార్ గురించి అంగలకుర్తి ప్రసాదు మాట్లాడారు. ఈ తొంభై ఐదవ కార్యక్రమం రంగభుమి కళాకారుల సంఘం వారు ఘనంగా నిర్వహించారు. తులసి ఆర్కెస్ట్రా వారిచే పాట కచేరి జరిగింది.